


నాకేమైందో ఏమోగానీ ముఖంలో నవ్వు లేదు అన్నం తినబుద్ధి అనడంలేదు పుస్తకం చదువుదామంటే మనసు పట్టటం లేదు ప్రసాద్ అస్తమానూ అంటారు. 'సంగతేమిటి నిర్మలా? ఇలా ఉదాసీనంగా, గంభీరంగా ఎందుకుంటున్నావ్? నువ్వు నాదగర వుంటున్నప్పటికీ చాలాదూరంగా జీవిస్తున్నావు ఎందుకలా చేస్తున్నావు నిర్మలా? నీ మనసులోని మాట నాతోనైనా చెప్పవా?'

తర్వాత మళ్ళీ కొంచెం నవ్వు తెచు కొని మావారు అంటారు- "నిజం చెప్పు నేను నీకు నచ్చలేదా? .... ఒక వేళ ఎవరినైనా...." అంటూ ఆయన మధ్యలో ఆగిపోతారు. ఆయన ప్రశ్న గాలిలో అలాగే అసంపూర్తిగా వూగుతూ వుండిపోతుంది.

నేను మౌనంగా వుండిపోతాను. ఏమని చెప్పాలో తోచక మిమ్మల్ని ప్రేమించడం లేదు. చంద్రాన్ని ప్రేమిస్తున్నాని ఆయనతో ఎలా చెప్పగలను? చంద్రం గొప్ప చిత్రకారుడు. అతని చిత్రకళకు లోకం జోహారు అర్పించింది. కాని.... ఇంత స్పష్టంగా విషయం ప్రసాద్‌తో నేను చెప్ప లేను. ఆయన్ని తృప్తిపర్చడానికి, మాట మార్చడానికి నేను లేని నవ్వుని కష్టంగా ముఖంలోకి తెచ్చుకొని అంటాను.... 'లేదే.... అలాంటిదేమీ లేదండి' అని

ప్రసాద్ ఆఫీసుకి వెళ్ళిపోయిన తర్వాత నేను అప్పుడప్పుడు బాల్కనీలో నిలబడి వీధివైపు చూస్తుంటాను. ఎవరైనా అమ్మాయి అబ్బాయి కలిసి వెళ్ళడం చూస్తే నాకు పాత గుర్తులు — చంద్రంతో తిరిగిన సంఘటనలు జ్ఞాపకంవచ్చి మనసు వికలమైపోయేది.

గదిలో గంటల తరబడి కూర్చుని ఒగులుగా వుండేదాన్ని సాయంకాలపు చీకటి నీడలు గదిలో ప్రవేశించేవి నా జీవితంలోకి కూడా మారడానికి ప్రయత్నిస్తున్నట్టు. నా జీవితంలో సంభవించిన దుర్ఘటన- ప్రసాద్‌తో నా వివాహం కావడం- ఇది ఎంత వెక్కిరింపు? అవమానం? ప్రతీ క్షణం భవిష్యత్తులో చంద్రంతో గడపాలని కలలు కన్నాను అవన్నీ విరిగిపోయాయి. పూర్వం ఎన్నడూ చూడని ప్రసాద్‌తో నన్ను బలాత్కారంగా పెళ్ళి చేశారు. దోషమంతా మా నాన్నది నేను, చంద్రం ఎంత గాఢంగా ప్రేమించుకొన్నదీ ఆయనకు బాగా తెలుసు. అయినా ప్రసాద్‌తో పెళ్ళి జరిపించాడు వద్దని ఎంతో ఏడ్చాను. అన్నం మానేసి మొండికెత్తాను. కానీ నాన్న తన నిర్ణయం మార్చుకోలేదు. నా కోసం ఏమైనా చేసే మానాన్న, నాకోరికను నేలరాసి, ఇంత కఠినంగా ప్రవర్తిస్తాడని నేను అనుకోలేదు.

వివాహం అయిన తర్వాత-అత్తవారింటికి వెళ్ళాక ప్రసాద్‌తో మాట్లాడకుండా వుండా లనుకున్నాను కాని ఈ విషయంలో ఆయన నేరం ఏముందని నా మనసుకి తోచింది. ఆయన నిర్దోషి. ఆయనమీద కోపం చూపడం మూర్ఖత్వం. ఆయన నా పట్ల చూపిన ఆదరానికి, ప్రేమకు నేను ప్రతిఫలంగా చూపిన నా ప్రవర్తనకు సిగ్గు పడేదాన్ని. ఆయన మనసు కష్ట పెట్టకూడదని నేను లేని నవ్వు తెచ్చుకొని ఆత్మీయతను ప్రదర్శించేదాన్ని కాని ఆయన నా నుంచి ఆశించిన ఆత్మీయతను, ప్రేమను నేను ఇప్పటి వరకూ ఆయనకు యివ్వలేదు అయినా ప్రసాద్ ముఖంలో అసంతృప్తి అనేది లేశ మాత్రమైనా కన్పించకపోవడం నాకు ఆశ్చర్యం కల్గించేది ఎవరైనా చూస్తే ఆయనా నేనూ హాయిగా వుంటున్నామనుకుంటారు

నేను వుదాసీనంగా వుంటే. ప్రసాద్ వచ్చి.... 'పద... సినిమాకి వెళ్దాం' అంటారు.

నేను ఆయన మాట కాదనలేక, 'పదండి, కాని నాకు తలనొప్పిగా వుంది.' అంటాను.

"అయితే వద్దులే, సినిమా మరోసారి చూద్దాం. నువ్వు విశ్రాంతి తీసుకో."

అలాంటివారు ఆయన. నా బాధ చూసి కంగారు పడిపోతారు. చంద్రం గుర్తు వచ్చి నేను ఎప్పుడైనా ఏడుస్తూంటే- నా పుట్టిల్లు జ్ఞాపకం వచ్చి బాధపడుతున్నానని అనుకునేవారు అప్పుడు నన్ను నవ్వించడానికి ఏదో జోకు చెప్పేవారు. ఆయన్ని నొపించలేక, కిలకిలా నవ్వేదాన్ని. కాని ఆ నవ్వులో నా అంతరంగంలో ఎంత బాధ వుందో నాకే తెలుసు. 'అబ్బ, చంద్రం. ఎక్కడున్నావ్? ఇక్కడ నేను ఎలాంటి భయంకర సంఘటనలను ఎదుర్కొంటున్నానో!' అనుకుంటాను తరచూ.

పైన ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌లో తిరుగుతోంది. అయినా నా నుదుట చెమట పట్టింది. మస్తిష్కంలో అనేక భావాలు లేస్తున్నాయి. ఆలోచనా బంధాలు పర్వత శ్రేణిలా అంతం లేనట్టుగా కన్పిస్తోన్నాయి

ప్రసాద్ అంటాడు- 'నిర్మలా, నువ్వు ఎమ్. ఏ ప్రీవియస్ పూర్తి చేశావు. ఫైనల్ కూడా చదివేయి. ఇక ఒక సంవత్సరమేగా.'

ఆయన చెప్పగా నేను చదువు ప్రారంభించాను. కాని ఎలా చదవను? పుస్తకం తెరిస్తే,

**నేను అవాక్కయి అలాగే వుండిపోయాను మనసులో అనేక ప్రశ్నలు వుత్పన్నమయ్యాయి ఆయన అలా ఎందుకన్నారు? నాకు, చంద్రానికీ వున్న సంబంధం ఆయనకు తెలిసిందా? నామనఃస్థితిని ఆయన అర్థం చేసుకున్నారా?.... ఊహు .... పోనియ్యి అనుకున్నాను నాలో-**



పేజీల మధ్య చంద్రం కన్పిస్తున్నాడు. అక్షరాల్లో అతని భావాలు గోచరిస్తున్నాయి.

ఆ వేళటి దృశ్యం నా మనోఫలకంపై.... స్టిల్ ఫిల్ములా ఎప్పుడూ వుండిపోతుంది.

వివాహం ఇంకా వారంరోజులుంది. ఒక స్నేహితురాల్ని కలుసుకొని, చంద్రం ఇంటికి వెళ్ళాను. చీకటిగావున్న గదిలో కూర్చొని, చంద్రం సిగరెట్ కాలుస్తున్నాడు. అతని ముఖంలో బాధ, నిరాశ కన్పిస్తున్నాయి.

"చంద్రం!...." నేను చిన్నగా పిల్చాను.

"అరె, నువ్వా నిర్మలా! రా, రా! అన్నట్టు పైవారమే కదా నీపెళ్ళి! చాలా ఆనందంగా వుందికదూ నీకు?"వులిక్కిపడినట్టయి, చంద్రం అన్నాడు.

"చాల్లె చంద్రం! చాలు, నా నేత్రాలు అశ్రుపూరితమయ్యాయి కంఠం జీరవోయింది- ఎందుకలా జ్వలించిపోతున్నావ్? నేను సంతోషంగా వివాహం చేసుకుంటున్నానా! నీకేం తెలుసు, నా హృదయంలో రగులుతోన్న బడబాగ్ని' అంటూ ఏడ్చేశాను

చాలా సేపు అలా నేను ఏడుస్తూనే వున్నాను. చంద్రం సిగరెట్ పీలుస్తూనే వున్నాడు.

కొంతసేపు తర్వాత నిర్లిప్తంగా చంద్రం అన్నాడు. "ఇవ్వేళకాకపోయినా, రేపు తప్పకుండా మరచిపోతావు నన్ను. నీ కొత్త లోకంలో లీనమైపోతావు. కాని నేను ఏమైపోతాను. నిర్మలా? ఎవరి సహాయంతో జీవించను? ఆత్మహత్య చేసుకొని, ఈ లోకానికి దూరంగా పోవాలనుకుంటున్నాను."

"వద్దు చంద్రం-వద్దు...." నేను బిగ్గరగా అన్నాను. భగవంతుని ఆనగా అలాంటి పని చెయ్యకు ఎన్నడూ అలాంటి తలంపు రానివ్వనని వాగ్దానం చెయ్యి!"

'వాగ్దానం చేస్తున్నాను. నిర్మలా! కాని నా జీవితంలో ఇకముందు ఏ స్త్రీకి స్థానంలేదు. నా జీవితమంతా నీ మధురస్మృతులతోనే గడుపుతాను' అన్నాడు చంద్రం. అతని స్వరంలో బాధ వుంది.

చీకటి పడిపోతోందని గ్రహించి నేను చంద్రందగ్గర చివరిసారిగా క్షమాపణ చెప్పుకొని ఇంటికివచ్చేశాను

నా జీవిత డైరీలో చంద్రంతో గడిపిన మధురక్షణాలు ముద్రపడిపోయాయి. అవి చెరిగిపోవు.

అత్తవారింట్లో నాకు చాలా గౌరవం లభించింది. అత్తయ్య యోగ్యురాలు. నేను సింగారించుకోకుండావుండటం చూసి ఆమె నొచ్చుకునేది. నన్నూ, ప్రసాద్‌నీ అలా సర్దాగా తిరిగిరమ్మని చెప్పేది. నాకు వెళ్ళబుద్ధిఅయ్యేది కాదు. నాలో ఇంత నీరస ప్రకృతి ఎలా వ్యాపించిందో అర్థం కాలేదు. చంద్రం దూరం కావడంతో నా వికాసం, వెలుగు, ఆనందం, సర్వమూ పోయినట్టు అన్పించింది మంచి బట్టలు కట్టుకొని తిరగాలని వుండదు. నూతన దంపతులమధ్య వుండే కోరికలులేవు. ఏదో జీవంలేని మనిషిలా బతుకుతున్నాను.

ఈ వేళ మా అన్నయ్య మా ఇంటికి తీసుకు వెళ్ళడానికి వచ్చాడు పెళ్ళయాక రెండు నెలలు అత్తవారింట్లోవుండి. మొదటిసారిగా పుట్టింటికి వెళుతున్నాను ఖైదులాంటి ప్రసాదు ఇంట్లోంచి బయటకు విడుదలై వెళుతున్నట్టూ, నాలోకంలోకి-చంద్రంతో కూడిన నా ఆనందమయ ప్రపంచంలోకి పునః ప్రవేశిస్తున్నట్లు నాకు అన్పించింది. ఒక విధమైన ప్రసన్నత నాలో కలిగింది.

లెదర్ సూట్ కేస్‌లో గబగబా బట్టలు సర్దుకుంటున్నాను. ప్రసాద్ నా ప్రక్కకొచ్చి, వెళుతున్నావా నిర్మలా? అన్నారు.

"అవును."

"ఎప్పుడొస్తావ్?" అడిగాగాయన.

నేను కొంచెం నవ్వి.... "మీరు పిలిచినపుడు...." అన్నాను.

ఆయన ఒక్కసారిగా గంభీరంగా తయారయ్యారు. స్థిరంగా అన్నారు.... "లేదు నిర్మలా! నీనుంచి ఏదీ నేను బలవంతంగా పొందాలనుకోవడం లేదు. నన్ను రమ్మని నువ్వు స్వయంగా రాసేవరకూ. నేను నిన్ను పిలవను నీకు ఎన్ని రోజులు వుండాలనుకుంటే అన్నిరోజులు అక్కడ వుండు. ఇలా అని ఆయన వేగంగా గదిలోంచి వెళ్ళిపోయారు.

నేను అవాక్కయి అలాగే వుండిపోయాను. మనసులో అనేక ప్రశ్నలు వుత్పన్నమయ్యాయి ఆయన అలా ఎందుకన్నారు? నాకూ, చంద్రానికీ వున్న సంబంధం ఆయనకు తెలిసిందా? నా మనఃస్థితిని ఆయన అర్థం చేసుకున్నారా?.... ఊహూ.... పోనియ్యి అనుకున్నాను నాలో- పిలవకపోతే మరీ మంచిది అక్కడ చంద్రం సాన్నిధ్యం అయినా లభిస్తుంది,

ఆ వేళ సాయంత్రానికి అన్నయ్యతో పుట్టిం

---



శ్రీ శ్రీ శ్రీ

"మీ పేరేమిటండీ?" అడిగాడు డాక్టర్ దయానందం పేషెంటుని.

"శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీరాములండి" అన్నాడు పేషెంటు.


"అన్ని శ్రీలెందుకండీ?" ఆశ్చర్యంగా అడిగాడు డా. దయానందం.

"నన....న.... న.... నత్తండి....' అన్నాడు శ్రీరాములు

-కరుణానిధి (తిరుపతి)

---

నత్తా ?




-చో



## అభిప్రాయం

"సుభాష్‌చంద్రబోసు గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అడిగాడు విలేకరి, తార సర్వశ్రీని.

"నేనింతవరకూ ఆయన చిత్రాలు చూళ్ళేదండీ...." అంది సర్వశ్రీ.

—విజేంద్రనాథ్ ప్రసాద్ (ఆదోని)

టికి చేరుకున్నాను మావదిన పరుగెత్తుకొచ్చి "బాగా చిక్కిపోయావు...." అంది.

"ఊ...." అన్నాను.

అక్కడ ఎలావుంది నిర్మలా? ప్రసాద్ చాలా మంచివాడు కదూ?"

'మంచివారే కావచ్చు.' ముఖందించుకొని ముభావంగా అన్నాను "కాని వదినా! నాకక్కడ ఏమీ బావుండలేదు."

నా మాటలు విని వదిన గంభీరంగా ముఖం పెట్టి. నీతీరు చూస్తుంటే, చంద్రం అనే మబ్బు నిన్ను విడిచిపెట్ట లేనట్టు కన్పిస్తోంది. ఇది చాలా పొరపాటు, నిర్మలా! నువ్వు చంద్రాన్ని విస్మరించి నీ వర్తమాన జీవితంతో ఒడంబడిక చేసుకోవడం మంచిది అంటే,

'ఇవన్నీ ఆ దర్శానికి సంబంధించిన మాటలు, వదినా! నేను జీవించివుండగా చంద్రాన్ని మరువలేను' అన్నాను.

వదిన ప్రతిమలా చూస్తుండిపోయింది. నెమ్మదిగా అంది. దేవుడు నీ మనసు మార్చాలని కోరుతున్నాను

ఆపేళ ఇంట్లో నేను ఒక్కదానినే మిగిలాను. నాన్నా, అమ్మ ఏదో పార్టీకి వెళ్ళారు, వదిన పిల్లలతో సినిమాకు వెళ్ళింది. నన్నూ రమ్మంది. కాని నేను వెళ్ళలేదు. నేను ఈ అవకాశాన్ని జారవిడుచుకోలేదు. త్వరత్వరగా డ్రస్ చేసుకొని చంద్రం ఇంటికి వెళ్ళాను.


మనసులో ఎన్నో కోరికలూ, ఆశలూ పెటుకొని నేను తలుపుమీద తట్టాను. నన్ను చూడగానే చంద్రం ఆనందంతో పిచ్చివాడై పోతాడనుకున్నాను

"తలుపు చంద్రమే తీశాడు అరె.. ...మలా ....నీవా? ఇక్కడ?" అతని స్వరంలో విస్మయం గోచరిస్తోంది.

అతని ముఖం కళావిహీనంగా పీక్కుపోయి వుంటుందనీ, కళ్ళగుంటలు పడి దిగులుగా వుంటాడనీ నేను అనుకున్నాను కాని అందుకు వ్యతిరేకంగా కన్పించాడు అతని ముఖంలో క్రొత్తకళ కన్పించింది. ఇంట్లో అడుగు పెట్టగానే ఆశ్చర్యపోయాను.


ఉచిత బహుమతి పథకం
(పోస్టుద్వారా గ్యారంటీ)
స్టెయిన్‌లెస్ స్టీల్
అండ్ ఇతర ఉపయోగకరమైన ఆర్టికల్స్
రు. 13-00 కు రు. 120-00 విలువ
ఒక్కొక్కటి రు. 13-00 ల మొదటి 3 కూపన్లు ఉచితం
ఈ సదవకాశం వినియోగించుకోండి.
ANAND ENTERPRISES,
69, SAMY PILLAI STREET, CHOOLAI MADRAS-600 112



మీ ఆరోగ్యానికి అత్యవసరం
JOHNSON

వాటర్ ఫిల్టర్
సోనో విజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.



THE PRUDENTIAL CO-OPERATIVE URBAN BANK LTD
H.O. Rashtrapathi Road, Secunderabad
Estd 1920
Phone No. 72695
OFFERS 1% more Interest on all Deposits.
Branches: Chikkadpally, Phone: 64200
Sitafalmandi, Phone: 820569
& Chandulal Bela.
BAP

కొద్ది క్షణాలు ప్రతిమలా నిలబడిపోయాను. అతని ఇంటికి గతంలో నేను చాలాసార్లు వెళ్ళాను. వస్తువులన్నీ అక్కడా ఇక్కడా పడి వుండేవి. పుస్తకాలు వగైరా చిందరవందరగా దొర్లేవి. బ్రష్‌లూ, రంగులూ ఎక్కడచూస్తే అక్కడ కన్పించేవి. కాని ఇప్పుడు అతని గది చాలా నీట్‌గా వుంది. వస్తువులన్నీ సర్దబడి, ఎక్కడవుండవలసినవి అక్కడ వున్నాయి ఇంటి ఇల్లాలు చక్కదిద్దినట్టుగా ఇల్లు శుభ్రంగా వుంది. చంద్రం చాలా యోగ్యుడయ్యాడని మనసులోనే అనుకున్నాను.

"నేనంటే కోపంకదూ చంద్రం?" అన్నాను కుర్చీలో కూర్చుని

"కోపమా.... లేదే.... నీమీద నాకెందుకు కోపం ?" సహజంగా అన్నాడు చంద్రం

"నేను ప్రసాద్‌ని పెళ్ళిచేసుకున్నందుకు."

"ఓహ్హో ... ఏం ఫర్వాలేదు, నిర్మలా. అలాంటివి జరుగుతుంటాయి ...." నవ్వి అన్నాడు చంద్రం

దెప్పలేదు, అపనింద వేయలేదు. చిన్న సమాధానం ఓహ్ ... ఎంత మంచివాడు చంద్రం! నేను అతనిపట్ల చాలా మూర్ఖంగా ప్రవర్తించాను. అతనికి చాలా అన్యాయం చేశాను- అయినా అతను నన్ను క్షమించాడు

"ఇది నీ గొప్పతనానికి చిహ్నం చంద్రం- నమ్ము- నా మనసులో నీకు స్థానం మునుపటి లాగే వుంది ఇప్పుడు కూడా. ప్రసాద్ నాభర్త అన్నమాట నిజమే కాని అతని మీద బొత్తిగా ప్రేమలేదు. ఇదరి మధ్యా సంబంధం లేదు" నేను ఆర్ద్రకంఠంతో గబగబా ఏమో చెప్పుకుపోయాను

అకస్మాత్తుగా నా దృష్టి రేడియో పక్కన ఫ్రేములో వున్న ఒక యువతి ఫోటో మీద పడింది "అరే! ఈ ఫోటో ఎవరిది చంద్రం? పూర్వం ఇక్కడలేదే!" అన్నాను

కొద్ది క్షణాలు చంద్రం మౌనంగా వున్నాడు తర్వాత కొంచెం తేరుకొని "ఇది పార్వతి ఫోటో- అంటే నా భార్యది" అన్నాడు.

ఏమిటి.... విని నా గుండె ఆగినట్టయింది, ఎవరో నన్ను ఎత్తయిన శిఖరం మీదనుంచి కిందకు పడదోసినట్టు అయింది, అయితే చంద్రం పెళ్ళి చేసుకున్నాడన్నామాట! కాని అతను నాతో, నా జీవితంలో ఇక ఏ స్త్రీ కూడా ప్రవేశించదు. జీవితాంతం అవివాహితునిగా ఉండిపోతాను అన్నాడే! లేదు.... లేదు. అలా ఎన్నటికి జరుగివుండదు. చంద్రం నాతో పరిహాసమాడుతున్నాడు.



ఈః !

సముద్రంమీద ఓడ పోతోంది.

హఠాత్తుగా కెప్టెన్ బయటికివచ్చాడు.

"ఈత వచ్చిన వాళ్ళెంత మంది వున్నారు ?" అడిగాడు.

పది మంది లేచారు.

"తుఫాన్ వచ్చేలావుంది. మీరు దూకేసేటప్పుడు నన్నూ తీసుకుపోండి" అన్నాడు కెపెన్

-పి. హెచ్. ఝాన్సీరాణి (మానేపల్లి)

"నిజంగా నువు పెళ్ళి చేసుకున్నావా ?" నాకు నమ్మకం కుదరక అడిగాను.

"ఏం?" చంద్రం వ్యంగ్యంగా అన్నాడు. నువ్వు వివాహం చేసుకోగలినపుడు నేను ఎందుకు చేసుకోను? నేను అడిగింది ఆ భావంతో కాదు. నేను నా మనసుని అదుపులో పెట్టుకొం అన్నాను ... "ఎప్పుడైంది పెళ్ళి?"

"పోయిన నెల పదహారో తారీఖున. పార్వతి స్కూల్లో సైన్సు టీచరు. మొన్న స్కూలు పిల్లలను తీసుకొని ఎక్స్‌కర్షన్ వెళ్ళింది" అన్నాడు చంద్రం.

నా చెవులు వింటున్నాయి కాని నామస్తిష్కం పని చేయడంలేదు

చంద్రం హుషారుగా చెపుతున్నాడు— "పార్వతి చాలామంచిది. నిర్మలా! చాలా సంతోషపడవలసిన విషయమేమిటంటే — ఆమెది నాదీ ఒకే టేస్ట్ - ఒకే అభిరుచి, పార్వతి కూడా మంచి ఆర్టిస్ట్" అంటూ అక్కడవున్న ఒక పెయింటింగ్‌ని చూపించి, ఈ పెయింటింగ్ చూడు! దీన్ని పార్వతే వేసింది" అన్నాడు.

నేను శిలా విగ్రహంలా మౌనంగా కూర్చుండిపోయాను. చంద్రం చెప్పిన ప్రతి ఒక్క మాట నా హృదయంలో ఆపరేషన్ చేసే కత్తిలా గుచ్చుకుంది. కాని నా స్థితిని గుర్తించని చంద్రం, అతని ధోరణిలో పార్వతి గురించి ప్రశంసా వారధి కట్టుకుపోయాడు.


పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు చందనం, తులసి పసుపువచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము. అదృష్టమును కల్పించే శ్రేష్టమైన రాళ్లు లభించును కోరినవారికి ధరలపట్టి పంపబడును హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.

డా॥ పి. వి. కె. రావ్ B.A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు




హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలన ములకు ఆయుర్వేదచికిత్సా పోనుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్

ట్రంకు రోడ్ 10 01.
ఫోన్ : 700. —తెనాలి

ఫిలిప్స్ మెయిన్ రేడియోలు



ఉచిత
బహుమతితో
(స్టాకు పరిమితం)

మెయిన్ డీలర్లు: సోనోవిజన్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.
(SUVARNA)

# ఒకసారి ఏమయిందంటే....

విశాఖపట్టణంలో నేను వెళ్ళిన పని పూర్తి అవడంతో మా ఊరి బస్సు ఎక్కాను అప్పటికే బస్సు చాలా వరకు నిండిపోయింది. ఎవరిని అడిగినా సీట్లలో కూర్చున్నారనే జవాబిస్తున్నారు తప్ప కూర్చో లేదని ఎవరూ చెప్పడంలేదు.

ఇహ విజయనగరం వరకు నిల్చునే వెళ్ళాలి కాబోలు అనుకుని చివరగా కిటికీ దగ్గర కూర్చున్న ముసలతనిని "సార్ మీ ప్రక్కన ఎవరైనా కూర్చున్నారా"? అడిగాను.

ఆయన ఎవరూ కూర్చోలేదని చెప్పడంతో గట్టిగా వూపిరి పీల్చుకుని ఆయన ప్రక్కని చతికిలబడ్డాను.

నా చేతిలో వున్న పేపరును ఆయన అడిగారు. నేను పేపరు ఆయనకు అందించాను

ఆయన ఐదు నిముషాల్లో పేపరు చదివి నాకు ఇచ్చివేస్తూ "బాబు నువ్వేం చదువుతున్నావు" అడిగారు

నేను 'భాషా ప్రవీణ' అని సమాధానం చెప్పాను.


"భాషాప్రవీణ వారికి ఏకవీర నవల పాఠ్యాంశంగా పెట్టారు కదా! ఆ నవలను నువ్వు చదివావా?

"ఆనవలను నేను రెండుసార్లు చదివాను. ఆ నవలలో నాకు నచ్చని విషయం ఒకటి వుందండి అన్నాను.

"బాబు! ఆ నవలలో నీకు నచ్చని విషయమేమిటి?"

"ఏకవీర చనిపోవడం."

దానికి ఆయన "ఆ నవలను అర్థం చేసుకోదగ్గ వయస్సు నీ కింకా రాలేదు నువ్వు ఫైనలియర్ లోనికి వెళ్ళిన తరువాత చదువు అప్పుడు తెలుస్తుంది" అన్నారు.




—బస్సు విజయనగరం బొంకుల దిబ్బ దగ్గర ఆగింది. దిగవలసిన వారు దిగుతున్నారు.

స్టాఫ్‌తోసహా మా ప్రిన్సిపాల్ గారు గబగబా కారు డోర్ దగ్గరకు వచ్చారు

నా వెనుక దిగిన ముసలాయనని చూసి ప్రిన్సిపాల్ గారు

"రండి విశ్వనాథ సత్యనారాయణ గారు! మీ గురించే చూస్తున్నాం" అంటూ దండవేసి స్వాగతం చెప్పారు నా పక్కన కూర్చున్న ముసలాయనకి,

-ఎమ్. సోమశేఖరాచార్యులు

---

"అరే మాటల్లోపడి కాఫీ సంగతి మరచేపోయాను" చంద్రం అని, వెంటనే నౌకర్ని పిలిచి రెండు కాఫీతీసుకు రమ్మన్నాడు

చంద్రం తన స్మృతి పథంలోంచి అలవాట్లను, జ్ఞాపకాలను అంత త్వరగా ఎలా తుడిచి వేశాడా- అని నాకు విస్మయం కల్గింది కాఫీని నేను అసహ్యించుకుంటానని కూడ అతను మరచిపోయాడా?

"ఇహూ! నీకు గుర్తే ననుకుంటాను. నేను కాఫీ ఎప్పుడూ తాగనని" అన్నాను వెంటనే.

"ఓహ్ అవును, జ్ఞాపకం వచ్చింది" అని చంద్రం నౌకరుతో "కాఫీవద్దు. టీ తీసుకురా" అన్నాడు

టీ తాగుతుండగా చంద్రం చాలా మాటలు చెప్పాడు అయితే ప్రతీ విషయానికి కేంద్ర బిందువు పార్వతే? వినేకొద్దీ నాకు కోపం ముంచుకొచ్చేసింది.

ఉష్!.. పార్వతీ..., పార్వతీ.... ఇక చంద్రానికి సర్వమూ పార్వతే. నా అస్తిత్వం పూర్తిగా శక్తిహీనమైపోయింది. ఒక్కసారైన నా గురించి గాని. నేను అత్తవారింట్లో ఎలా వుంటున్నానని గాని, అతను గుర్తుకు వచ్చాడా లేడా అని గాని అడగలేదు నా మనసులో కోపంతో అనుకున్నాను

నేను లేకపోతే. చంద్రం జీవితం నిర్జీవంగా నీరసంగా వుంటుందనీ, నన్ను చూచి కొంచెం తృప్తి పడతాడనీ అనుకున్నాను.... కాని ఇదంతా పూర్తిగా నా భ్రమ. చంద్రం హాయిగా వున్నాడు తన భార్య పార్వతితో.

ఓహ్! చంద్రం నన్ను ప్రేమించడం ఎంతో నిజమని నేను భావించి ఎందుకు మూర్ఖురాల్ని కావాలి. అని నాలో తిట్టుకున్నాను. నా అజ్ఞానతకు విచారించాను

అతి కష్టం మీద టీ రెండు గుటకలు మింగి లేచి. "సరే నేను వెళ్తున్నాను" అన్నాను.

కొంచెంసేపు ఉండమని గాని. మళ్ళీ ఓ సారి రమ్మనిగాని చంద్రం అనలేదు. అతని ప్రవర్తన నా హృదయంపై గొప్ప దెబ్బ కొట్టింది. ఏకాంతంగా కూర్చొని రోజుల తరబడి ఏడ్వాలని పించింది. కళ్ళలో గిర్రున తిరిగిన కన్నీటిని అతనికి కన్పించనీయకుండా. వెంటనే ఇంట్లోంచి బయటకు వచ్చేశాను.

ఇంతవరకూ నన్ను కప్పి వేసిన మబ్బు విడిపోయింది, మైకం వదలిపోయింది. చంద్రం గురించి ఆలోచించడానిక్కూడా మనసు అంగీకరించడం లేదు. ఇప్పుడు నేను కొత్త లోకంలో అడుగు పెటాను. అది ప్రసాద్ లోకం.

చంద్రం ఇంటి నుంచి నేను నెమ్మదిగా పోష్టాఫీసుకి వెళ్ళి, "కమ్‌మాన్" అని మా వారికి టెలిగ్రాం యిచ్చాను